మినీ కథ

# చిన్నతప్పు



"ఏ మండి ఇవాళ ఆఫీసుకు వెళ్ళేదివుందా, లేక ఆ లాటరీ టికెట్లు ముందు పెట్టుకొని వెతుకులాటేనా?" అంది రవళి.

భార్య మాటలకు ఊ! అని దీర్ఘంతీశాడు సుందరం.

"భూతద్దం పెట్టి దేవుళ్ళాడినా ఆనంబరు తగలదుగానీ, లెండి ఆఫీసుకు తయారవ్వండి."

"భార్యామణీ! ఎందుకే అలా నా లాటరీ టికెట్ల మీదపడి ఏడ్చేస్తావు?" అన్నాడు రోషంగా సుందరం

"అబ్బే! ఏడవను, నవ్వుతూ మావారు కాబోయే లక్షాధికారి" అని మెడలో బోర్డు కట్టుకొని తిరుగుతాను.

సుందరం నవ్వుతూ "ఇదిగో ఏదో ఒకరోజు నంబరు తగులుతుంది అప్పుడు మెడలో బోర్డేయేం ఏకంగా మైకే కట్టుకొని చెబుదువుగాని"

"సంబడమే మనలాంటి వాళ్ళు గాలిలోనో, నిద్రలోనో మేడలు కట్టుకొని బతకాల్సిందేగానీ, యికలెండి" అంటూ లోపలికి పోయింది.

"అబ్బ! నస పెట్టకు" అన్నాడు చిరాకుగా సుందరం.

మరో నాలుగు రోజుల తర్వాత ఒక రోజు ఉదయం న్యూస్ పేపర్ చూస్తూ "లాటరీ తగిలిందేవ్" అంటూ గుండె పట్టుకుని అలాగే కూలబడి పోయాడు

మరునటిరోజు పేపర్లో ఓ సవరణ "అది పొరపాటున సుందరం కొన్న టికెట్ నంబరుగా అచ్చయింది, కాని అది మరొకరి నంబరుగా గుర్తించమని"

"మనిషీ పోయే, డబ్బూలేదు." సుందరం భార్య మాత్రం రోజుకొక సారి ఆ పేపరు చూస్తూ "చిన్న తప్పుకు ఇంత పెద్ద శిక్ష" అని నిట్టూరుస్తూ వుంటుంది.

— బొల్లిముంత
వెంకటరమణారావు

---

## ఆమె

నీ ప్రేమని నాకివ్వకపోయినా
నా దుఃఖాన్ని నాకిచ్చేశావు!
ఎన్ని జన్మలెత్తి
నీ ఋణం తీర్చుకోగలను?

ప్రేమికులారా వినండి...
ప్రేమసామ్రాజ్యాన్ని జయించాలంటే
కత్తులు దూసి లాభంలేదు...
హృదయార్పణకు సిద్ధం కండి

గుండెను కాగితంమీద. అద్దినంత మాత్రాన
దుఃఖం బరువు తగ్గుతుందా?
అక్షరాల ప్రాయోపవేశంలో
అనంత దుఃఖం దాగుతుందా?

త్యాగాలు చేయిస్తావు
సవాళ్లు విసురుతావు
నొప్పిసుంటున్నా...
ప్రేమ భిక్షను హృదయం జోలెపట్టిన
పిరికివాణ్ణేనంటున్నా!

ప్రేమ ఖడ్గం చేతిలో వుంచింది
ప్రపంచాన్ని జయించమని
ప్రతి ప్రాణినీ ప్రేమించాను
ప్రతి పాదానికీ నమస్కరించాను.



-వి.వి.రామిరెడ్డి


**అద్భుత సిద్ధ ఉంగరం ఉచితం**




మా ఈ మహిమాన్విత ఉంగరాన్ని ధరించుటవల్ల లేదా దగ్గర ఉంచుకున్నా కూడా మీ సమస్త కోర్కెలు తీరగలవు. మీరు కోరుకున్న స్త్రీ లేదా పురుషులు మీ వశమవగలరు, పరీక్షలయందు ఉత్తీర్ణత, కోర్టు వ్యవహారములందు జయము, వ్యాపారము నందు అధిక లాభములు, కోరుకున్న వివాహము, ఋణ విముక్తి, ఉద్యోగ ప్రాప్తి, అన్ని వ్యవహారములందు జయము, శత్రువుల నాశనము మొదలగునవేకాక అన్ని సమస్యలూ తీరిపోగలవు. మీ పేరు, రాశి, జన్మనక్షత్రము వ్రాస్తూ, మీకోరిక ఏమిటో తెలియజేస్తూ ఉచిత ఉంగరమునకొరకై మా ఆశ్రమమును సంప్రదించగలరు.

**Add. CHAMPA ASHRAM (B/2)**
P.O. MAIRA BARITH (GAYA)